సాక్షి
జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం | 21 | మే | 2023



తెలంగాణ పల్లెలు.. దేశానికే ఆదర్శం

అభివృద్ధిలో దేశానికే తెలంగాణ పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. - 8లో ▸



పులికి కూలర్..పక్షులకు పరదాలు

హనుమకొండ జూపార్క్‌లోని జంతువులు, పక్షులకు అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. ఎండవేడిని తట్టుకునేందుకు పులికి కూలర్, పక్షులకు పరదాలు ఏర్పాటు చేశారు. - 8లో ▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం 42.3⁰ /25.0⁰

జిల్లాలో ఉదయం ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. పలుచోట్ల చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

షీ టీమ్స్‌తో నిరంతర నిఘా

ఎస్పీ సురేందర్‌రెడ్డి



భూపాలపల్లి: జిల్లాలో షీ టీమ్స్‌తో మహిళలు, విద్యార్థులు, బాలికలకు భరోసా కల్పిస్తూ నిరంతరం నిఘా వేసి ఉంచినట్లు ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో షీ టీమ్స్ వాల్‌పోస్టర్లను అదనపు ఎస్పీలతో కలిసి ఎస్పీ శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..మహిళలు, బాలికలు, విద్యార్థుల రక్షణకు షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తుందన్నారు. మహిళల భద్రతకు జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఇప్పటి వరకు 200కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. దాదాపుగా వేయికి పైగా హాట్‌స్పాట్ గస్తీ చేసినట్లు తెలిపారు. దాదాపు 20 కేసులు నమోదుతో పాటు 20కి పైగా ఈవ్ టీజర్లకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. మహిళలు, పిల్లల నుంచి పెద్దవారి వరకు తరచుగా ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, పరువు ప్రతిష్టలకు భంగం కలిగించడం, ప్రేమ పేరుతో మోసం, వెంబడించడం వంటి చర్యలకు పాల్పడిన వ్యక్తుల పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులకు గురైన వెంటనే షీ టీం నంబర్ 8712658162 కు గానీ స్థానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని ఎస్పీ సురేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వి.శ్రీనివాసులు, శ్రీనివాస్, షీటీం ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్, ఎస్సై శ్రీలత పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి అర్బన్: కార్పోరేట్ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల పొందేందుకు పదో తరగతి ఫలితాల్లో జీపీఏ 7 పాయింట్లకుపైగా సాధించిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థులు జూన్ 3వ తేదీలోపు దరఖాస్తు చేసుకుంటే జూన్ 7వ తేదీ ఆన్‌లైన్ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత విద్యార్హత, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి



మహదేవపూర్: ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో కరపత్రాలను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. మండల కేంద్రంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్, జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన



ఏటూరునాగారం: ఏటూరునాగారం జీసీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను మండల కేంద్రంలో నిర్మించేందుకు శనివారం జీసీసీ మేనేజర్ దేవ్, ఇండియన్ ఆయిల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డితో కలిసి శనివారం స్థలాన్ని పరిశీలించారు. ఐటీఐ కళాశాల, కమలాపురం రోడ్డు, ఏటూరునాగారం రోడ్డు, ఐటీడీఏ గెస్ట్ హౌజ్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని కొలతలు వేశారు. ఎటు చూసినా 100 ఫీట్ల వరకు ఉండేలా ఉండాలని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. గతంలో వైజంక్షన్ సమీపంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద స్థలాన్ని పరిశీలించి అనువుగా లేకపోవడంతో అక్కడ దాన్ని విరమింపచేశారు. ఇప్పుడు ఎంపిక చేసిన స్థలం నాలుగు దిక్కులు వాహనాల రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో వాహనదారులకు అనువుగా ఉంటుందని భావిస్తున్నట్లు జీసీసీ మేనేజర్ దేవ్ వెల్లడించారు. ఆయిల్ కంపెనీ వారికి డీపీఆర్ ఇచ్చిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫికర్..

జిల్లా కేంద్రంలో పని చేయని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు

- మూడు సెంటర్లలో వాహనదారుల ఇష్టారాజ్యం
- దృష్టి సారించని పోలీసులు
- తరుచూ ప్రమాదాలు జరుగుతున్న వైనం



అంబేడ్కర్ సెంటర్‌లో వెళ్తున్న వాహనాలు

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు తలెత్తున్నాయి. జిల్లా కేంద్రంలో ఇసుక, బొగ్గు లారీలతో పాటు ఆర్టీసీ, స్కూల్ బస్సులు, ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలు వందల సంఖ్యలో అంబేడ్కర్ సెంటర్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు నెలల తరబడి పని చేయడం లేదు. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసులు తమకేమి పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. అంబేడ్కర్ సెంటర్‌లో 6 నెలల క్రితం నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను వెనుక వైపు నుంచి ఆర్టీసీ బస్సు వచ్చి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. అంబేడ్కర్ సెంటర్‌లో వాహనదారులు ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతుండటంతో రోడ్డు దాటాలంటే ప్రాణాలను గుప్పిల్లో పెట్టుకొని మూడు దిక్కులు చూసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి దాపరింపుకుంది.

పని చేయని సిగ్నల్ లైట్లు

నూతన జిల్లాలు ఏర్పడిన తరువాత జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మొదటి సారిగా సిగ్నల్ పాయింట్లను అధికారులు ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల పాటు బాగానే పని చేశాయి. మధ్యమధ్యలో కొద్ది పాటి మరమ్మతులు చేశారు. మళ్లీ పాడవడంతో వాటిని వినియోగంలోకి తీసుకురావడంలో పోలీసుశాఖ అధికారులు విఫలమైనట్లు కనిపిస్తోంది. గత ఐదారు నెలలుగా సిగ్నల్ లైట్లు పని చేయడం లేదు. దీంతో వాహనాదారులు నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదు.

మూడు సెంటర్లల్లో ట్రాఫిక్ ఇబ్బందులు

జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్‌తో పాటు గణేష్‌చౌక్, జయశంకర్ సెంటర్‌లు ప్రమాదకంగా ఉన్నాయి. ఈ మూడు సెంటర్లలో నాలుగు వైపుల నుంచి వాహనాలు వస్తుంటాయి. అంబేడ్కర్ సెంటర్‌తో పాటు మిగితా సెంటర్లలో కూడా సిగ్నల్ పాయింట్‌లు ఏర్పాటు చేయాలని వాహనాదారులు కోరుతున్నారు. సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

నిత్యం లారీల రాకపోకలు

జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి నుంచి నిత్యం వందల సంఖ్యలో లారీలు నడుస్తుంటాయి. కాళేశ్వరం ఇసుక లారీలతో పాటు సింగరేణి గనులకు ఇసుక తీసుకువచ్చే లారీలు, తాడిచెర్ల ఓపెన్‌కాస్టు నుంచి కేటీపీపీకి బొగ్గు రావాణా చేసే లారీలు ప్రతీ నిమిషానికి పదుల సంఖ్యలో వచ్చి వెళ్తుంటాయి. దీంతో పట్టణంలో ప్రధాన రహదారిపైన ప్రయాణించే బాటసారులు, ద్విచక్ర వాహనదారులు భయంతో వెళ్తున్న పరిస్థితులు ఉన్నాయి. లారీల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

దృష్టి సారించని పోలీసులు

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ చేయడంలో పోలీసుశాఖ దృష్టి సారించడం లేదు. అంబేడ్కర్ సెంటర్‌లో గత ఏడాది క్రితం వరకు ముగ్గురు హోంగార్డులు విధులు నిర్వర్తిస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా నియంత్రిచేవారు. సిగ్నల్ లేకున్నా కనీసం సిబ్బందిని నియమించినా కొంత మేరకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుంది.



జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్

ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి



జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. పోలీస్‌శాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలి.

– భిక్షపతి, భూపాలపల్లి పట్టణవాసి

బడ్జెట్ లేకనే మరమ్మతులు చేయడం లేదు..



ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లకు ప్రత్యేక బడ్జెట్ లేకపోవడంతో మరమ్మతులు చేయడం లేదు. సింగరేణి, మున్సిపాలిటీల సహకారంతో త్వరలోనే సిగ్నల్ లైట్లు మరమ్మతులు చేసి ట్రాఫిక్ ఇబ్బందులను నియంత్రిస్తాం. ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలి.

– రాంనర్సింహారెడ్డి, సీఐ భూపాలపల్లి

ఆర్టీసీని ప్రతిఒక్కరూ ఆదరించాలి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



జెండా ఊపి బస్ సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భూపాలపల్లి: ఆర్టీసీని ప్రతిఒక్కరూ ఆదరించాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. భూపాలపల్లి బస్టాండ్ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌కు నూతన బస్ సర్వీస్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం కొంతదూరం బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ నష్టాల బాటలో ఉన్న సమయంలో తాను భూపాలపల్లికి బస్‌డిపో మంజూరు చేయించానని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా లాభాల బాటలో నడుస్తున్న డిపోల్లో భూపాలపల్లి ఒకటిగా ఉండటం సంతోషకరమన్నారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని, ప్రతిఒక్కరూ బస్సులో ప్రయాణించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. త్వరలోనే భూపాలపల్లి బస్‌డిపోకు మరిన్ని సూపర్ లగ్జరీ బస్సులు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బస్‌డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, వైస్‌చైర్మెన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



అక్రమ వెంచర్లలో హద్దురాళ్ల తొలగింపు

భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లలోని హద్దురాళ్లను శనివారం తొలగించినట్లు మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఎటువంటి అనుమతులు లేని 13 వెంచర్లలో హద్దురాళ్లను తొలగించినట్లు తెలిపారు. లే అవుట్, అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని కమిషనర్ అనిల్‌కుమార్ సూచించారు.

పర్యాటకుల సందడి

వెంకటాపురం(ఎం): రామప్ప, హేమాచల క్షేత్రంలో శనివారం పర్యాటకుల సందడి నెలకొంది. రామప్ప దేవాలయంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు వేలాది సంఖ్యలో తరలివచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ పూజరులు హరీశ్ శర్మ, ఉమాశంకర్‌లు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ విజయ్ కుమార్, వెంకటేష్ లు వివరించగా ఆసక్తిగా విని ఆనందం వ్యక్తం చేశారు.

హేమాచల క్షేత్రంలో..

మంగపేట: మండల పరిధిలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కార్లు, ప్రైవేటు బస్సులు, డీసీఎంలు, టాటామ్యాజిక్ తదితర వాహనాల్లో భారీగా తరలివచ్చారు. హేమాచలున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రెండేళ్ల బిడ్డను కోల్పోయి..

- అంత్యక్రియలకు డబ్బులు లేక ఇబ్బందులు
- కూలీ కోసం బిహార్ నుంచి వచ్చిన ఓ కుటుంబం వ్యథ
- ఆర్థిక సాయం అందించిన పోలీసులు



కన్నీటి గాథ

భూపాలపల్లి: కూలీ పని కోసం రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చి రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల బిడ్డను కోల్పోయిన ఓ కుటుంబం కనీసం అంత్యక్రియలకు డబ్బులు లేక ఇబ్బంది ఎదుర్కొంది. సమయానికి పోలీసులు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బిహార్ రాష్ట్రానికి చెందిన అమరజిత్ శర్మ, నేహాశర్మలు తమ కూతురు రాణి(2)ను తీసుకొని భవన నిర్మాణ పనుల నిమిత్తం కొన్ని రోజుల క్రితం భూపాలపల్లి పట్టణానికి వచ్చి భాస్కరగడ్డలో అద్దెకు ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి నేహాశర్మ తన కూతురుతో కలిసి కిరాణా షాపునకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన చింతల గణేష్ ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వచ్చి తల్లికూతుళ్లను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో చిన్నారి రాణికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. తల్లి నేహాశర్మకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న అమరజిత్‌శర్మ సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించాడు. రాణి మృతదేహాన్ని ఇంటి ఎదుట ఉంచి అంత్యక్రియలకు డబ్బులు లేక భార్యభర్తలిద్దరూ రోదించసాగారు. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రశాంత్, బ్లూకోర్ట్స్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని ప్రమాదానికి కారకుడైన గణేష్‌పై కేసు నమోదు చేశారు. అమరజిత్ శర్మ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని ఎస్సై, బ్లూకోర్ట్స్ సిబ్బంది రూ. 7,500ను అమరజిత్‌శర్మకు అందజేశారు. కాలనీవాసులు కూడా తలా కొంత ఆర్థిక సాయం అందజేశారు.



కూతురు రాణి మృతదేహం వద్ద రోదిస్తున్న అమరజిత్‌శర్మ, నేహాశర్మ

ఫొటోగ్రఫీ ఇష్టం..



నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ

'నాకు చిన్నప్పటి నుంచి ఫొటోగ్రఫీ, బ్యాడ్మింటన్ ఆట అంటే ఇష్టం. వివిధ ప్రాంతాలను సందర్శించడం నా హాబీ. ఫ్యామిలీతో కలిసి టూరిస్ట్ స్పాట్‌లకు వెళ్లినప్పుడు నేనే ఫొటోగ్రాఫర్‌గా మారిపోయి అందమైన చిత్రాలను బంధిస్తా. చిన్నప్పుడు ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. మళ్లీ ఇప్పుడు ప్రభుత్వ కాలేజీలోనే ఉద్యోగం చేస్తున్నా' అని అంటున్నారు వరంగల్ నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ. ఇటీవల విధుల్లో చేరిన ఆయనను శనివారం సాక్షి పలకరించగా తన కుటుంబ నేపథ్యం, విద్య, ఉద్యోగం, హాబీలను పంచుకున్నారు. వివరాలు ఆయన మాటల్లోనే.. **- కాజీపేట అర్బన్**

- నాడు బ్రిటీష్ వాళ్లను గడగడలాడించిన కుర్ధా మా ఊరు
- నేడు పోరాటాలగడ్డ ఓరుగల్లులో ఉద్యోగం
- ప్రభుత్వ బడిలోనే చదువుకున్నా
- ప్రతి ఏడాది మా బలగం కలుసుకుంటాం
- భవిష్యత్ గురించి తెలిసేవరకు తల్లిదండ్రులు పిల్లల వెనకాల
- 'సాక్షి'తో నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుదీ



సండే స్పెషల్

మాది భువనేశ్వర్‌లోని చంపాదార మండలం కుర్ధా గ్రామం. నాడు బ్రిటిష్ వాళ్లను గడగడలాడించిన గడ్డ కుర్ధా. ఆ గ్రామం నుంచి నిజాం నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, ప్రత్యేక తెలంగాణ సాధనలో కీలకభూమిక పోషించిన ఓరుగల్లు గడ్డలో విధులు నిర్వహించడం గర్వంగా, గౌరవంగా ఉంది. మా నాన్న గంగాధర్ సుబుదీ, అమ్మ మాలతి. నాకు అన్నలు ఇద్దరు చక్రధర్ సుబుదీ, మురళీధర్ సుబుదీ, ఇద్దరు అక్కలు రమారాణి, సుష్మారాణిలు ఉన్నారు. అందరికంటే నేనే చిన్నవాడిని. నాకు భార్య జోత్స్న కుమారుడు మనీష్‌కుమార్ సుబుదీ ఉన్నారు. మా నాన్న కలకత్తాలోని స్టీల్ కంపెనీలో పనిచేస్తూ మాకు అత్యుత్తమ విద్య నేర్పించారు. మా పెద్దన్న ప్రభుత్వ స్కూల్ హెడ్‌మాస్టర్‌గా రిటైర్డ్ అయ్యారు. రెండో అన్న ఇండియన్ రైల్వేస్‌లో సెక్షన్ ఇంజనీర్‌గా రిటైర్డ్ అయ్యారు. అందరం ఉన్నతస్థాయిలో ఉన్నాం. నాన్న స్టీల్ కంపెనీలో సామాన్య ఉద్యోగిగా పనిచేస్తూ మమ్ముల్ని మాత్రం ఉన్నత విద్య చదివించారు.

చదువంతా ప్రభుత్వ సంస్థల్లోనే..

నా విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే సాగింది. పదవ తరగతి వరకు మా స్వస్థలం దగ్గరలోని నారన్‌గర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో, పూరిలోని సామ చంద్రశేఖర్ జూనియర్ కళాశాలలో ఇంటర్, నిట్ రూర్కేలాలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో బీటెక్ పూర్తయ్యింది. ఎంటెక్ ఐఐటీ ఢిల్లీ చదివా. ఆ తరువాత యూకేలోని షెఫీల్డ్ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ, సింగపూర్‌లోని ఎన్‌యూఎస్ కళాశాలలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌ను పూర్తి చేశా.

చదువుకున్న కాలేజీలోనే మొదటి ఉద్యోగం..

నేను బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుకున్నది ఐఐటీ రూర్కేలాలో. అందులోనే.. నేను చదువుకున్న విభాగంలోనే ప్రొఫెసర్‌గా ఉద్యోగం ప్రారంభించా. అక్కడినుంచి బ్యాంకాక్, కెనడాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టా. ఆ తరువాత పదోన్నతిపై డీన్‌గా సాధించి ఐఐటీ గోవాలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో విధులు కొనసాగిస్తూ మరల పదోన్నతిపై నిట్ వరంగల్ డైరెక్టర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నా. నాడు ప్రభుత్వ బడిలోనే చదువుకుని, నేడు ప్రభుత్వ కళాశాలలో విధులు కొనసాగించడం ఆనందంగా ఉంది.

పరిశోధనలపై 8 పుస్తకాలు రాశాను..

నేను చదువుకుంటున్న సమయంలో.. ఇప్పుడు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో రీసెర్చ్ చేయడంపై చాలా ఆసక్తి ఉంటుంది. పోర్టబుల్ సోలార్ ఎనర్జీ, మైక్రో గ్రిడ్‌లపై పరిశోధనలు చేసాను, ఇంకా చేస్తాను. పరిశోధనల్లో భాగంగా ఈ–వెహికిల్స్, పోర్టబుల్ సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రికల్ వెహికిల్స్ చార్జింగ్‌లలో పేటెంట్ హక్కు సాధించా. నేటి తరానికి పరిశోధనలకు ఉపయోగపడే విధంగా నేను చేసిన రీసెర్చ్‌లపై 8 పుస్తకాలను రాశాను. నా రీసెర్చ్‌లకు గాను 2013లో ఒడిశా ప్రభుత్వం సమంత చంద్ర శేఖర్ అవార్డు, నిట్ రూర్కేలా అల్యూమ్ని అవార్డు, 2019లో యూకేలోని రాయల్ అకాడమీ ఆఫ్ ఇంజనీర్స్ న్యూటన్ ఫెలోషిప్ అవార్డు అందజేశారు.

మా బలగం పెద్దదే..

మా బలగం ఇద్దరు అన్నలు, వదినలు వాళ్ల పిల్లలు, మా ఇద్దరు అక్కలు బావలు, వాళ్ల పిల్లలు, నేను నా భార్య, నా కొడుకు మేము ప్రతి ఏడాది మా తండ్రి, తల్లి వార్షికోత్సవాలకు కలుసుకుంటాం. ఎంత బిజీగా ఉన్నా ఆ రెండు రోజుల మాత్రం కలుసుకుని ఒకరి విషయాలను మరొకరం పంచుకోవడం, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటాం.

భవిష్యత్ తెలిసే వరకు పిల్లల వెంట ఉండాలి..

నేను మా ఇంట్లో అందరికంటే చిన్నవాడిని. మా నాన్న నాపై ఎక్కువ ప్రేమ చూపేవారు. చిన్నప్పటినుంచి భవిష్యత్ ఇది అని పిల్లలు తెలుసుకునేంత వరకు తల్లిదండ్రులు వారి వెంట ఉండాలి. మా నాన్న ప్రోత్సాహంతో నేను నిట్ డైరెక్టర్‌గా ఉండగా, నా కుమారుడు మనీష్‌కుమార్ కెనడాలో పీటీసీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా రాణిస్తున్నాడు.

ప్రాంతాల విశిష్టతలు తెలుసుకోవడమంటే ఆసక్తి

చిన్నప్పటినుంచి అందమైన ప్రకృతిని కెమెరాల్లో బంధించడం, ఆరోగ్యానికి బ్యాడ్మింటన్ ఆడడం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడి విశిష్టతలను తెలుసుకోవడంలో నాకు ఎంతో ఆనందంగా ఉంటుంది. నేను నిట్ డైరెక్టర్‌గా రాకముందే ఓరుగల్లు నగరానికి రెండు పర్యాయాలు వచ్చి వెళ్లా. డీన్‌గా, సెమినార్‌లో పాల్గొనేందుకు వచ్చా. ఆ సమయంలో నగరంలోని వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, వరంగల్ కోటను సందర్శించా. నగరాన్ని సందర్శించిన తరుణంలో నిజాం రాజులను ఎదురించిన కాకతీయ వీరనారి రాణి రుద్రదేవి గురించి తెలుసుకున్నా. రాణి రుద్రమదేవి స్ఫూర్తితో నిట్ వరంగల్‌లోని గర్ల్స్ హాస్టల్‌కు రాణిరుద్రమదేవి పేరు పెడతాం.



రోడ్లపై పడిపోయిన చెట్లను తొలగిస్తున్న పోలీసులు

గాలివాన బీభత్సం

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల పరిధిలోని శనివారం కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. తిరుమలగిరిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నేలమట్టం కావడంతో పాటు చెట్లు విరిగిపోయాయి. ఈర్ల సాంబమూర్తికి చెందిన ఇళ్లు, మరుగుదొడ్డి కూలిపోయింది. మండలంలోని జగ్గయ్యపేట శివారులో నేలమట్టమైన చెట్లను వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది వాటిల్లకుండా పోలీసులు తొలగించారు.



కూలిన మరుగుదొడ్డి పక్కన బాధితుడు



నేలమట్టమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



విరిగిన చెట్లు

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

హన్మకొండ: టీఎస్ ఆర్టీసీ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆ ఐటీఐ ప్రిన్సిపాల్ వంగాల మోహన్‌రావు కోరారు. 2023–2024 విద్యా సంవత్సరానికిగాను డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, పెయింటర్, వెల్డర్ ట్రేడ్‌లలో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన ప్రకటనలో వివరించారు. ప్రతి విద్యార్థి ఫోన్ నంబర్, ఈ మెయిల్ ఐడీ కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు https://iti.telangana.gov.in వెబ్ సైట్‌లో అప్లికంట్ పై క్లిక్ చేసి న్యూ రిజిస్ట్రేషన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ ఐటీఐ కోడ్ నంబర్ పీయూ36000516గా పేర్కొనాలని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని, పాస్ పోర్టు సైజ్ ఫొటో, సంతకాన్ని జేపీజీ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. కాలేజీ ప్రిఫరెన్స్ స్కీన్‌లో జిల్లా వరంగల్, టైప్: ప్రైవేట్, టీఎస్ ఆర్టీసీ ఐటీఐ వరంగల్‌లో ఆసక్తి ఉన్న ట్రేడ్ నమోదు చేయాలని సూచించారు. ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం వరంగల్ ములుగు రోడ్డులోని ఆర్టీసీ ఐటీఐ కళాశాలలో కాని, సమీపంలోని ఆర్టీసీ డిపోలో సంప్రదించాలని కోరారు. డీజిల్ మెకానిక్‌లో 48 సీట్లు, మోటార్ మెకానిక్‌లో 24, పెయింటర్‌లో 20, వెల్డర్‌లో 40 సీట్లు ఉన్నాయని వివరించారు. డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్‌అటీడ్‌కు కనీస అర్హత పదో తరగతి, పెయింటర్, వెల్డర్‌కు కనీస అర్హత ఎనిమిదో తరగతి అని వెల్లడించారు.

మామిడి హరికృష్ణకు పితృవియోగం



సుదర్శన్(ఫైల్)

శాయంపేట: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తండ్రి డాక్టర్ మామిడి సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. స్వగ్రామమైన శాయంపేటలో ఆర్‌ఎంపీ వైద్యుడిగా సుదర్శన్‌కు మంచిపేరు ఉండడంతో కడసారి చూపు కోసం భారీ సంఖ్యలో గ్రామస్తులు, కళాకారులు తరలివచ్చారు. కళాకారుల విన్యాసాల నడుమ సుదర్శన్ అంతిమయాత్ర కొనసాగింది. డీసీఓ సంజీవరెడ్డి, హైకోర్టు న్యాయవాది మామిడి రూపేందర్, మాజీ స్పీకర్ ఓఎస్‌డీ గడ్డం భాస్కర్, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ సందర్శించి భౌతికకాయానికి నివాళుల ర్పించారు.



రెడ్డి చికెన్ సెంటర్
Cell: 9989299661

పులికి కూలర్.. పక్షులకు పరదాలు

- జూపార్క్‌లో జీవుల రక్షణకు అధికారుల చర్యలు

న్యూశాయంపేట : పులికి కూలర్.. పక్షులకు పరదాలు.. మూషిక జింకలకు గుడిసెలు.. ఇవి ఇప్పుడు హనుమకొండలోని జూ పార్క్‌లోని జంతువులు పక్షుల రక్షణకు అధికారులు చేపడుతున్న చర్యలు. భానుడి ప్రతాపంతో ఎండలు మండిపోతుండడంతో హనుమకొండ హంటర్‌రోడ్డులోని కాకతీయ జువాలజీ పార్కు (జూ పార్కు)లో జంతువులు వేసవి తాపానికి గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జంతువులు, పక్షులు డిహైడ్రేషన్‌కు గురికాకుండా చల్లదనంతో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. చిరుత, ఎలుగుబంటి, మూషిక జింకలు ఎన్‌క్లోజర్ల వద్ద కూలర్లు ఏర్పాటు చేసి వేడి నుంచి ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకున్నారు. పక్షులు ఉండే ప్రతి షెడ్‌పై కొబ్బరి మట్టలు కప్పి వాటిపై గడ్డి పర్చి గంటకు ఒకసారి స్ప్రిక్లర్ల ద్వారా నీళ్లు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇలా చేయడం వల్ల వేడి తాపానికి గురికాకుండా రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

మూషిక జింకల వద్ద గ్రీన్ నెట్..

జూ పార్కులోని మూషిక జింకల వద్ద గ్రీన్ నెట్ పర్చి ప్రతి రెండు గంటలకోసారి నీటితో తడుపుతున్నారు. వాటి వద్ద గుడిసెలు, పందిళ్లు ఏర్పాటు చేసి సందర్శకులకు మూషిక జింకలు కనిపించేలా ఎండ వేడి నుంచి రక్షించేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. నైట్ షెల్టర్ల వద్ద కూలర్లు ఏర్పాటు చేశారు. దీంతో పాటు జింకల కోసం బురదలో తడిసే ఏర్పాటు చేసి వేడి నుంచి రక్షణ పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా బయటి ఉష్ణోగ్రత కంటే 2 నుంచి 5 డిగ్రీ తక్కువగా ఉండేలా ఏర్పాట్లు చేశారు.



ఎలుగుబంటి ఎన్‌క్లోజర్ వద్ద స్ప్రింకర్లతో నీళ్లు చల్లుతున్న సిబ్బంది

ఆహార పద్ధతుల్లో మార్పులు..

జూ పార్కులోని అన్ని జంతువులు, పక్షులను నీటిలో ఎలక్ట్రాల్ పోడర్, దానాలో కనిజ లవణాల మిశ్రమాలను కలిపి ప్రతిరోజు ఇస్తున్నారు. శాఖాహార జంతువులకు ఉప్పు గడ్డలను చెట్లకు కట్టి సోడియం సాల్ట్స్ వాటి శరీరంలోకి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు.

వాటర్ గన్స్ ఏర్పాటు..

ఎలుగుబంటి ఎన్‌క్లోజర్ల వద్ద వాటర్‌గన్స్ సాయంతో నీటిని చల్లుతున్నారు. చిరుత పులి ఎన్‌క్లోజర్ వద్ద స్ప్రింకర్ల సాయంతో నీటిని గంటకు ఒకసారి పిచికారీ చేయిస్తున్నారు. దీంతో ఎండ తీవ్రత కొంత మేర తగ్గేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. చిరుతపులి ఎన్‌క్లోజర్ లోపల కూలర్, బయట తట్టుకట్టి నీళ్ల పోసేలా ఏర్పాట్లు చేశారు.



ఆస్ట్రిచ్ వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ నెట్



మూషిక జింకల కోసం ఏర్పాటు చేసిన గుడిసెలు



చిరుతపులి ఎన్‌క్లోజర్‌పై గ్రీన్ నెట్

సంరక్షణకు జాగ్రత్తలు తీసుకుంటున్నాం..



ఎండ వేడిని తట్టుకునేలా జంతువులకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశాం. పక్షులకు గ్రీన్ నెట్ ఏర్పాటు చేసి ఎండతీవ్రతను తగ్గిస్తూ, జింకల ఎన్‌క్లోజర్ వద్ద ఉప్పుగడ్డలను కట్టాం. స్ప్రింక్లర్లతో గంటకు ఒకసారి నీళ్లు చల్లుతున్నాం. జంతువులు, పక్షులకు అందించే అహారం విషయం జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

– డాక్టర్ ప్రవీణ్‌కుమార్, జూ పార్కు వైద్యాధికారి

వడదెబ్బతో కూలీ మృతి



యాకమ్మ (ఫైల్)

నెల్లికుదురు: వడదెబ్బకు గురైన ఓ మహిళ చికిత్సపొందుతూ మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మానుకోట జిల్లా కేసముద్రం మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మరాఠి యాకమ్మ (65) ఈ నెల 15న ఉపాధిహామీ కూలీ పనికివెళ్లి వడదెబ్బకు గురైంది. దీంతో చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు.

రాఘవారెడ్డిపేటలో..



అనసూర్య (ఫైల్)

టేకుమట్ల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవారెడ్డిపేటకు చెందిన గొల్లపల్లి అనసూర్య(55) శుక్రవారం వడదెబ్బతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం శుక్రవారం రోజువారీగా కూలి పనికి వెళ్లివచ్చి అకస్మాత్తుగా ఇంటి వద్ద పడి పోవడంతో కుటుంబ సభ్యులు గమనించి చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. అనసూర్యకు భర్త, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

‘ఎస్సార్’లో చేరడానికి టాపర్ల మొగ్గు

- ఐదుగురు టాపర్లకు బీటెక్‌లో ప్రవేశం
- యూనివర్సిటీ చాన్స్‌లర్ వరదారెడ్డి



మాట్లాడుతున్న యూనివర్సిటీ చాన్స్‌లర్ వరదారెడ్డి

హసన్‌పర్తి: ఎస్సార్ యూనివర్సిటీలో చేరడానికి టాపర్లు మొగ్గుచూపుతున్నారని ఆ యూనివర్సిటీ చాన్స్‌రల్ ఎ.వరదారెడ్డి అన్నారు. ఇంటర్‌లో రాష్ట్ర టాపర్‌లుగా నిలిచిన విద్యార్థినులు కె.పూజ(994), వినూత్న గంపాల (993), కొన్యాల దీపిక (992), శ్రీ దివ్య (991), నందిత(990) ప్రవేశం పొందారని చెప్పారు. ఎస్సార్ యూనివర్సిటీలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వీసీ జి.ఆర్.రెడ్డితో కలిసి చాన్స్‌లర్ ఎ.వరదారెడ్డి మాట్లాడారు. ఎన్‌ఈపీ(జాతీయ విద్యావిధానం) అమలులోకి వచ్చాక సమూలమైన మార్పులు సంభవించాయన్నారు. డ్యూయల్ డిగ్రీ కోర్సులతో విద్యార్థులు ఏకకాలంలో రెండు డిగ్రీలు పొందవచ్చన్నారు. డ్యూయల్ డిగ్రీ కోర్సులు ఈవిద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డ్యూయల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు కొలువుతోపాటు ప్యాకేజీ ఎక్కువగా వస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఎస్సార్ ఆధ్వర్యంలో 187 కళాశాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ విద్యావిధానాలతో నూతన ఒరవడికి అనుగుణంగా సాంకేతిక, సాంకేతికేతర విద్యను అందించేదుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్‌లో ఎస్సార్ కళాశాల ఇంజనీరింగ్ విభాగం 91వ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. అటల్ ర్యాంకింగ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇన్నోవేషన్ అచీవ్‌మెంట్‌లో మొదటి ర్యాంకు సాధించినట్లు చెప్పారు. హెల్త్ సైన్సెస్‌ను కూడా ఎస్సార్ యూనివర్సిటీలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్సార్ రిజిస్ట్రార్ డాక్టర్ శేషగిరిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలంగాణ పల్లెలు.. దేశానికే ఆదర్శం

- రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు



బోనమెత్తుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళలు

కొడకండ్ల: అభివృద్ధిలో దేశానికే తెలంగాణ పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మక్కపల్లిలో గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ, పీరీల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొని జలాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాదుల ప్రాజెక్ట్ ప్యాకేజీ–6లో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో ఏం జరిగింది, గడిచిన పదేళ్లలో ఏం జరిగిందో ప్రజలు విశ్లేషణ చేసుకోవాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తూ సంక్షేమ మహాత్ముడు, రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ ఖ్యాతి గడించాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్నా రైతులకు అన్యాయం జరగొద్దని క్వింటాకు రూ.400 నష్టంతో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెడగొట్టు పార్టీలని, ఆయా పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న తరహాలో ఒక్క పథకాన్ని కూడా అమలు చేయకుండా ఇక్కడ మాత్రం అర్థరహిత విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకొంటున్నారని విమర్శించారు. కోట్లాది రూపాయలతో లక్ష్మక్కపల్లిని అభివృద్ధిపథంలోకి పయనింపజేశామని, అతి త్వరలోనే సాగునీటి కళను సాకారం చేస్తామని పేర్కొన్నారు. డబుల్‌రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని, ఇళ్లు లేని వారందరికీ ఏడాదిలో స్వంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునేలా మంజూరు ఇప్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గీత కార్మికుల కోరిక మేరకు మంత్రి దయాకర్‌రావు కల్లు తాగి టెస్ట్ బాగుందని కితాబునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్‌దేశాయ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ సత్తమ్మ, సర్పంచ్, ఎంపీటీసీలు శోభారాణి, రాంకోటి, రామోజీ, కృష్ణమూర్తి, ఉప్పలయ్య, సత్యనారాయణ, సోమరాములు, పుల్సింగ్, సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బుల్లితెర నటుడి మృతి



బాలు(ఫైల్)



చిరంజీవి(ఫైల్)

ఏటూరునాగారం: ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూర్ గ్రామానికి చెందిన కుమ్మరి బాలు (32) బుల్లితెర నటుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రొయ్యూర్‌కు చెందిన బాలుకు ఎవరు లేకపోవడంతో హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. టీవీ సీరియల్స్ లో చిన్న పాత్రల్లో నటిస్తూ జీవితాన్ని సాగిస్తున్నాడు. ఈనెల 18న కన్నాయిగూడెం మండలం దేవాదుల గ్రామానికి చెందిన తన స్నేహితుడి వివాహానికి బైక్‌పై హైదరాబాద్ నుంచి వచ్చాడు. వివాహం అనంతరం ఈనెల 19 అర్ధరాత్రి దాటిన తర్వాత హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తుండగా యాదాద్రి సమీపంలో బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టాడు. ఈ ఘటనలో బాలు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలు బుల్లితెరలో నటిస్తూ ఇప్పుడిప్పుడే ఎదుగుతుండగా విధి వక్రించి ఈ కానరాని లోకాలకు తీసుకెళ్లిందని స్నేహితులు, గ్రామస్తులు వాపోతున్నారు. మృతుడికి భార్య ఉంది.

చికిత్స పొందుతున్న ఉద్యోగి ..

ఖిలా వరంగల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వరంగల్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగి చిరంజీవి సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మిల్స్‌కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన గుండె చిరంజీవి(33) వరంగల్ మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా (స్టెనో)గా 2019 నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 15న విధులు ముగించుకుని సాయంత్రం 5.45 గంటలకు చిరంజీవి బైక్ పై కొండూరుకు బయల్దేరాడు. ఈక్రమంలో వరంగల్ హంటర్ రోడ్డు గణపతి ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో వెనక నుంచి వేగంగా వచ్చిన పల్సర్ బైక్ చిరంజీవి బైక్‌ను బలంగా ఢీకొట్టి వెళ్లింది. దీంతో చిరంజీవి రోడ్డుపై పడిపోగా తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటినా హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచనలు మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ యశోదా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం చిరంజీవి తుదిశ్వాస విడిచాడు. మృతుడి బావ మర్ధి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే చిరంజీవి భార్య హరిణి ఎనిమిది నెలల గర్భిణి కాగా ఇటీవల చిరంజీవి తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దీతో కొండూరులో విషాదఛాయలు అలుముకున్నాయి.

మహబూబాబాద్‌లో ఇద్దరు యువకులు..



భూక్యా శివ(ఫైల్)



బోడ సాయి(ఫైల్)

మహబూబాబాద్ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలైన ఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురం గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై బి.రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీపురం గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ భూక్యా శివ(19), కేసముద్రం మండలం పెనుగొండ గ్రామ శివారు వాజ్యతండాకు చెందిన బోడ సాయి(18) ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై గాంధీపురం వెళ్తున్నారు. ఈ క్రమంలో అదే దారిలో ఉన్న శ్రీనివాస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఎదుట రోడ్డుపై నిలిచి ఉన్న ట్రాక్టరును వీరి ద్విచక్రవాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో యువకులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం గదికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్సై రాంచరణ్ తెలిపారు.

పగబట్టిన అనారోగ్యం

- మూడునెలల వ్యవధిలో ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి



పార్వతమ్మ(ఫైల్)

బయ్యారం: అనారోగ్యం ఆ కుటుంబాన్ని పగపట్టిందేమో.. ఒకరి తర్వాత ఒకరిని బలితీసుకుంది. మూడు నెలల వ్యవధిలో కుటుంబంలో ముగ్గురు మృతి చెందిన విషాదకర ఘటన మానుకోట జిల్లా బయ్యారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బయ్యారానికి చెందిన మాదిని రాములు, పార్వతమ్మ దంపతులకు శ్రీను సంతానం. మూడు నెలల క్రితం రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీను అనారోగ్యానికి గురై తండ్రి మృతి చెందిన నెల రోజులకు మృతి చెందాడు. ఇద్దరి మృతితో షాక్‌కు గురైన పార్వతమ్మ మనోవేదనతో మంచంపట్టింది. ఈక్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించి, పార్వతమ్మ(65) శనివారం ప్రాణాలు కోల్పోయింది.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య



సుమన్(ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని చంద్రుతండాకు చెందిన బానోతు సుమన్‌నాయక్ (27) ఆర్థిక ఇబ్బందులతో ఈనెల 16న క్రిమిసంహారక మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. శనివారం మృతిచెందాడు. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రుతండాకు చెందిన సుమన్‌నాయక్ గతంలో ప్రైవేటు ఉద్యోగం చేసేవాడు. అయితే జీతం సరిపోకపోవడంతో రెండు సంవత్సరాలుగా గ్రామంలోనే వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు రావడంతో కుటుంబ పోషణ కోసం బంగారం బ్యాంకులో తనఖా పెట్టి రుణం తీసుకున్నాడు. రుణం తీర్చే మార్గం లేక, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్తాపానికి గురైన సుమన్ ఈనెల 16న వ్యవసాయ భూమి వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. కాగా, మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య, ఏడాదిన్నర వయసున్న కుమారుడు ఉన్నారు.

ప్రేయసి మోసం చేసిందని యువకుడి బలవన్మరణం



సాయి (ఫైల్)

ఎల్కతుర్తి: ఓ యువతి ప్రేమించి మోసం చేసిందని మనస్తాపంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ముల్కనూర్ గ్రామానికి చెందిన మండ సాయి(24) అదే గ్రామానికి చెందిన ఓ యువతి మూడు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. కాగా ఆ యువతి నాలుగు నెలల క్రితం హనుమకొండ జులైవాడకు చెందిన గన్నె విష్ణువర్ధన్‌తో పరిచయం పెంచుకొని సాయిని ఇబ్బందులకు గురిచేసింది. ఈక్రమంలో సాయికి విష్ణువర్ధన్‌కు మధ్య గొడవ జరిగింది. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఇద్దరికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అప్పటి నుంచి సాయి ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈక్రమంలో శుక్రవారం తన తల్లి మండ సులోచన కూతురు ఇంటికి వెళ్లింది. దీంతో ఒంటరిగా ఉన్న సాయి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన కుమారుని మృతికి కారణమైన యువతి, విష్ణువర్ధన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

FREE HR TRAINING

PRAISE THE LORD: పేద అమ్మాయిలకు HYD కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+మీడియా+ డిజి॥ మా॥+అకౌంట్స్+కం॥120 డేస్ ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం, డిగ్రీ, స్మార్ట్ ఫోన్ మస్ట్.9032944447 [HA-5738]

REAL ESTATE

ప్లాట్ అమ్మబడును

వరంగల్, ఏనుమాముల మార్కెట్ దగ్గర వైష్ణవి గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను ఆనుకొని ఉన్న వెంచర్‌లో 210 గజాల వెస్ట్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్ర॥ 9700823923. [W-1110372]

ఫామ్ ల్యాండ్ కొనండి బైక్ పొందండి..!

32 వంద్ల మొక్కలతో వాస్తుకు అనుగుణంగా, పక్కా రిజిస్ట్రేషన్‌తో 242 గ॥ ఫామ్ ల్యాండ్ కేవలం 4 లక్షలకే కొనండి హీరో హోండా బైక్ ఉచితంగా పొందండి. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. 9390111828. [WA-6967]

TDR FOR SALE

TDR For Sale. క్యాష్‌కి బదులుగా FLATS కొనబడును. సంప్రదించండి: 9618442268, 9885301652. [W-785540]

FLAT FOR SALE

KUDA కాలనీ, 100 ఫీట్ల రోడ్డుకి, SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంటులో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-27063]

121 Sq.Yds ప్లాట్ కేవలం 6 లక్షలు మాత్రమే మరియు 1200 Sft గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కేవలం 45 లక్షలు మాత్రమే (WGL). 80% Loan (Limited Offer) నంబ: 9553182182. [W-785567]

2 BHK Semi Furnished Ready to Occupy new flats for sale in TNGO's Colony, Near Shyamala Gardens, 100 Ft. Road, Waddepally, HNK, Wgl. Cell : 98662 95406. [M-9606]

2 & 3 BHK Luxury Flats for Sale Behind Circute House & Vikas Nagar Road No. 11, Loan Facility available. Cont. : 73823 32244, 77993 20832 [M-9605]

LAUNCHING OFFER: రూ. 3లక్షలకే 18 లక్షల విలువ గల 1050Sft. గల 2BHK Flat సొంతం చేసుకోండి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 2కి.మీ. మాత్రమే. ఫోన్ 9948525151, 6262838353 మార్కెటింగ్ కు ఏజెంట్లు కావలెను. [HA-3219]

HOUSE FOR SALE

HNK కొత్త బస్టాండ్ దగ్గర H.No.7-1-212, లక్ష్మీపురం 200 గ॥లు (30X60) N/F గల ఇల్లు హాస్పిటల్‌లకు మెడికల్ ఏజెన్సీలకు అనుకూలమైనది. బ్రోకర్స్‌కు కమీషన్ ఇవ్వబడును. సెల్: 9849314693. [W-785543]

GWMC అప్రూవ్డ్ లే అవుట్ చింతగట్టు, హన్మకొండలో విల్లా ప్లాట్లు. 4 BHK డూప్లెక్స్ హౌజ్, 3 BHK ఇండిపెండెంట్ హౌజింగ్ ప్రాజెక్టులో బుకింగ్ ప్రారంభమైనది. Shabuddin. 9618892127. [W-785541]

ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన, భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-27064]

వరంగల్, రంగశాయిపేట, శేషాద్రిహిల్స్‌లో E/F తో గల డీలక్స్ Ready to Occupy 2 BHK House అమ్మకానికి కలదు. సెల్: 7660008666, 8309035091. [WA-27065]

ములుగురోడ్డు కాకతీయ కెనాల్ కన్నేమూల గణపతి టెంపుల్‌కి దగ్గరలో G+1తో గల Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-27066]

PLOT FOR SALE

350 yards Plot with (old) New House Number allotted for sale in Bapuji Nagar, Kazipet 2nd Road. Cont. Cell : 98491 47839, 73868 09228. [M-9465]

Kazipet, Diesel Colony, Back side of Prasad Hospital, West Face, 249 sq yds (28x80) with G+2 Building Permission. Direct Owner. Ph : 9912345659 [HA-3224]

SERVICES

CHANGE OF NAME

I, MOHAMMED ARSHAD HUSSAIN, S/o. MOHAMMED AHMED Ali (Old Name), R/o H.No. 3-2-97, Raipura, Hanamkonda, Hanumakodna District-506001, T.S., I have changed my father's name as MOHAMMED AHMED HUSSAIN, (New name) for all future purposes. [W-785571]

అమ్మ హోం కేర్ సర్వీస్

24 గంటలు వృద్ధులకు, పేషంట్లకు, బేబీకేర్, ఇంటి పని, వంట పనికి అనుభవం గల ఆయా వర్కర్లను మీ ఇంటికి పంపగలం. వరంగల్, సెల్: 8522903927, 9059835761. [W-785565]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

మీ యొక్క సెప్టిక్ ట్యాంక్స్ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును. సంప్ర॥ డి.యస్. రావు, సెల్: 9849145043. [W-785498]

OLD AGE HOME

మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-781615]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

LOANS

బాలాజీ లోన్స్ వరంగల్, మార్టిగేజ్‌లోన్, పర్సనల్‌లోన్, బిజినెస్‌లోన్, I.T. రిటర్న్స్ (G.S.T.) చేయబడును. కాకతీయ టాకీస్, వరంగల్. 8522825358, 9700123149. [M-1190700]

BUSINESS OFFER

ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

WANTED

ఆదిత్య ITI Station Ghanpur లో Trade Instructors గా పనిచేయుటకు Electrical and Mechanical B. Tech or Diploma చేసిన వారు కావలెను. సెల్ నెం: 9391180737, 8374650070. [W-785572]

హోమ్ ఫుడ్ తయారు చేయుటకు లేడీ వర్కర్స్ కావలెను. టైమింగ్: ఉ॥ 9 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు. అడ్రస్: నియర్ Old బస్ డిపో రోడ్, హన్మకొండ. సెల్: 7989044982. [W-785544]

HYD లోని ఇంటర్ నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/-& ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 9030555366. [W-785568]

గ్రాఫిక్ డిజైనర్ & SEO స్పెషలిస్ట్ కావలెను. అర్హత: ఏదైనా గ్రాడ్యుయేట్. నైపుణ్యాలు: వీడియో ఎడిటింగ్ మరియు కంపెనీ వెబ్‌సైట్ నిర్వహణ. సంప్ర: 7799007778, 7799007776. [W-1002351]

వరంగల్‌లోని కిరాణం షాప్ నందు పని చేయుటకు 3 సం॥ అనుభవం కల్గిన (స్త్రీ/పు) కావలెను. వరంగల్ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. యువరాజ్ కిరాణం, వరంగల్. 9490133696 [W-785555]

Govt. LIC of India లో అడ్వైజర్‌గా కమీషన్, సాలరీ పై పనిచేయుటకు Male/ Female పార్ట్‌టైం/ ఫుల్‌టైం పనిచేయుటకు సంప్రదించండి: సెల్: 9848073605 [WA-2965]

మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221302]

విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ☎ 90300 44846. [B-1165937]

Wanted Qualified English Speaking Math, Teacher, 15000 Per Month. A.Y. English Medium School, Kambotlapalem, W.G.dt. AndhraPradesh. Ph.9347658390 send resume to: ftwm_1999@yahoo.com [P-861]

ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684. [G-786333]

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K-18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640258899. [H-793430]

అనుభవం గల ఫోటోషాప్ డిజైనర్ & ఫ్లెక్స్ ప్రింటింగ్ ఆపరేటర్ జీతం : 15K-25K చిన్న ఫ్లెక్స్ ప్రింటింగ్, అశోక్‌నగర్, Hyd. 9848234571 [HA-93088]

హైదరాబాద్‌లో పెట్రోల్ బంకులో పనిచేయుటకు Exp/ సేల్స్ మ్యాన్, హెల్పర్ కావలెను. మంచి జీతం: R.P. రోడ్, Sec-bad & బోయిన్‌పల్లిలో కావలెను. ఫోన్ : 6301138273, 8008082516 [H-778993]

WANTED TEACHERS

Wanted Qualified Teachers to teach Social, Physics, Chemistry and Biology for Higher VI to X and also PET. Elohim School, Kommala. Cell: 7702026999, 9390112329. [W-785569]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9010144453
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.